# పెళ్ళికాని పెద్దమనిషి

"ఇదిగో... మిస్టర్ కృష్ణమూర్తీ! నా మాట కాస్త వినిపించుకో! నా మాట విని వెంటనే పెళ్లిచేసుకో! అన్యాయంగా చెడిపోతున్నావు. ఈ వెకిలి వేషాలు, పోరంబోకు తిరుగుళ్లు, పాడుతిళ్లు... పోతేగానీ నువ్వు బాగుపడవు. మంచిరంభలాంటి అమ్మాయి కోసం కాచుక్కూచుంటే, కూచున్నచోటునే వుండిపోతావు. అంతే! అందుకని ఏదో ఓ సంబంధం చూసి, సెటిల్ చేసెయ్యమని మీ నాన్నగారికి రాసేయ్! ఎడ్రస్సిస్తే... నేనూ ఓ కార్డుముక్క రాసిపడేస్తాను. ఇలాగ ఆఫీసులో కూర్చుని, పెళ్లికాలేదని ఎందుకు దిగులుపడతావు? ఎవర్నో తలచుకొంటూ ఆఫీసుపని యెందుకు తగలెడతావు? వీలయినంత త్వరగా పెళ్లిచేసుకొని కుదుటపడటం మంచిది... బోధపడిందా" అన్నారు మేనేజరుగారు.

కృష్ణమూర్తికి బోధపడలేదు. తనకు పెళ్లి కాకపోతే, ఆఫీసు మేనేజరుగారికి వొచ్చే యిబ్బందేమిటో! తనలాగా ఆఫీసులో మిగతవాళ్లుకూడా అప్పుడప్పుడూ పరధ్యానంలో పడటం లేదూ? వాళ్లూ తరచు తప్పులుచేయటం లేదూ! వాళ్లూ తనలాగే ఫైళ్లు ఆలస్యం చేయటం లేదూ! మరి వాళ్లనోవిధంగానూ, తననింత హేళనతోనూ మందలిస్తున్నారెందుకు? పెళ్లికానివాడికి ఎన్ని బాధలు! పెళ్లయినవాడు ఎన్ని వేషాలు వేసినా ఫరవాలేదు. అతని పెద్దమనిషితనానికి ఏమీలోటు రాదు. అదే తనలాంటి బ్రహ్మచారి ఏంచేసినా లోపంగానే కనిపిస్తుంది కాబోలు. తామునవ్వితే అది వెకిలిచేష్ట. తాము టక్ చేసే అదో డాబు! తాము స్లాక్సులో దిగితే అదో విధవ్వేషం. సినిమాకువెళితే, షికారెళితే అవన్నీ పోరంబోకువనులు! అవే పెళ్లయినవారు చేస్తే గొప్పపనులైపోతాయి. వాళ్లు పెద్దరసికులుగా, పెద్దమనుష్యులుగా పరిగణింపబడతారు. ఎంత అన్యాయం! ఎంత విచిత్రం! అనుకొన్నాడు కృష్ణమూర్తి.

"వెళ్లు! వెళ్లి కూర్చుని ఆ స్టేట్‌మెంట్ కాస్త పూర్తిచేసి, ఇవాళ టపా వెళ్ళేలోగా నా మొహాన పడేయ్. కాసేపు కలలు కనడం మానేసి, ఆ పని శ్రద్ధగా చేయ్!" అని తన ఫైళ్లలో తలదూర్చుకొన్నారు మేనేజరుగారు.

కృష్ణమూర్తి వెళ్లి తన సీటులో కూర్చుని రికార్డు దులిపాడు.

మేనేజర్ మరో అకౌంటెంట్ రామమూర్తితో అంటున్నారు:

"ఆ రిపోర్టు పూర్తి చేశారా? ఇంకా లేదూ! ఏమిటి అంత ఎక్కువగా వుంటే మిగిటి మీ సీట్లో వున్నా"

"అవును సార్. డైరెక్టరుగారికి వెళ్లాల్సిన మంత్లీ స్టేట్‌మెంట్స్ తయారు చేస్తున్నా" అన్నాడు రామమూర్తి.

"సరే చూడండి" అన్నారు మర్యాదగా మేనేజరు.

కృష్ణమూర్తి ఉడుక్కున్నాడు. ఆశ్చర్యపడ్డాడు.

పెళ్లయినవాడికి ఎన్ని సౌకర్యాలు ప్రపంచంలో. పెళ్ళయినవాడు "ఎన్ని వెధవపోకళ్ళయినా పోవచ్చు. ఆఫీసులో తాపీగా పని చేయొచ్చు. పెళ్ళయిన వాడిని మేనేజరు అగౌరవంగా మాట్లాడరు. పెళ్ళికాని వాడు అందరికీ లోకువే. ఇళ్లు అద్దెకివ్వరు. పని

## రాజేంద్ర

మనుష్యులు రారు. పెరుగమ్మ పెరుగివ్వదు. పాలమ్మ ఆ ప్రక్కలకు రాదు. పెద్ద మనుష్యులు సరదాగా మాట్లాడరు. కింది వాళ్లు గౌరవించరు. తోటి ఉద్యోగులు మర్యాదగా చూడరు. ఎప్పుడు వేళాకోళాలాడుతూంటారు. పై అధికారులు అవమానపరుస్తుంటారు. ఎన్ని పాట్లు... పెళ్ళికాని వాడికి ఎన్ని లోట్లు! ఆఖరుకు ఆఫీసు ప్యూన్ కూడా తనకు కాఫీ తెచ్చిపెట్టడు. పిలిచిన గంటకు గానీ రాడు. ఎంత దుస్థితి!

తనూ త్వరగా పెళ్ళయిపోతే బావుండును. రామమూర్తిలాగా తాపీగా పని చేసుకోవచ్చు. పెద్దమనుష్యులతో దర్జాగా తిరగొచ్చు. తోటి బ్రహ్మచారులైన ఉద్యోగులదగ్గర దర్జాగా తలెత్తుకొని మాట్లాడొచ్చు.

"మళ్ళీ కలలు కంటున్నావూ! నేను మీ నాన్నగారికి రాస్తానన్నానుగా-ఇంక నీకెందుకూ? రాసుకో...రాసుకో...అది రాసి పూర్తిచేసేయ్. అనక కావలిస్తే ఓ అరరోజు సెలవుపెట్టి కలలు కందువుగాని" అన్నారు మేనేజరు!

"ఛా...ఏంబతుకురా యిది! పెళ్ళికాని వాడినని నన్ను ఏకవచనంతో మాట్లాడుతాడూ? అదే రామమూర్తి తనలాంటి గుమాస్తాయే అయినా, అతణ్ణి అతడు పెళ్ళయిన వాడు కాబట్టి బహువచనంలో పలకరిస్తాడూ! వాడు ఎంత వెధవైనా పెళ్ళికాగానే పెద్దమనిషై కూచుంటాడు.

* * *

సాయంకాలం అయిపోవచ్చింది.

రామమూర్తి ఫైళ్ళన్నీ కట్టిపడేసి వెళ్ళిపోయాడు.

కృష్ణమూర్తి కూడా లేచాడు.

"వెళ్తాను సార్" అన్నాడు మేనేజరుతో.

"ఎక్కడికి వెళ్తావ్! రోడ్లమీద తిరగడానికా! కూర్చోకూర్చో! ఆ స్టేట్‌మెంట్ పూర్తిచేసేయ్! వాళ్ళతోపాటు నువ్వూ పోతానంటావేమిటి! వాళ్ళంతే సంసారమూ అదీ వున్నవాళ్లు. ఇంటిపనులూ అవీ వుంటాయి. నీకేం బ్రహ్మచారికి...హాయిగా ఆఫీసులో కుర్చీలో కూర్చుని దక్కగా పని చూసుకోకుండాను," అని మేనేజరు తల వంచుకొన్నారు.

చిరాకేసింది కృష్ణమూర్తికి. ఏమిటీ దారుణం! ఎంత అధమస్థితి తనది! రామమూర్తి ఎంత అదృష్టవంతుడు! తనను చూసి అదోలా నవ్వుతూ వెళ్ళిపోయాడు. తొందరగా నడిచి వెళ్ళిపోయాడు. అతని అర్ధాంగి వాకిలి దగ్గర నిల్చుని అతనికోసం చూస్తూ వుంటుంది. కొత్తచీర కట్టుకొని, చక్కగా శుభ్రంగా, అందంగా అలంకరించుకొని చూస్తూవుంటుంది. టిఫినూ, కాఫీ వేడిగా, తయారై వుంటాయి. రామమూర్తిని చూడగానే సంతోషంతో పొంగిపోతుంది. రామమూర్తి అన్నీ మరచిపోయి భార్యతో కలిసి ఈ సాయంకాలం ఎంతో ఆనందంగా



అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904)

మలకపేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదాబాద్-2.(దక్కన్) P. A

కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅవసరం లేదు.

వెల (సాదా) రు. 3/-

(స్పెషల్) రు. 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

P. DEVEE & CO. (A.P.) Calcutta-40

# ★ పెళ్ళికాని పెద్దమనిషి ★

గదుల్లో తోడు. ఓ కొడుకు వస్తాడు. సినిమాకు వస్తాడు...! ఎంత అదృష్టవంతుడు! తను ఎప్పుడు పెళ్ళిగా అలా అనుభవించేవా డుండదు. రామూకు ఎప్పటికీ ఇక్కడ తోడుగా అడిగేవాళ్ళుండరు! అతని రూం చూస్తానే కంపుకొడుతుంది. అది శుభ్రంగా వుండదు. తాగటానికి మంచినీళ్ళుండవు... పడుకోవటానికి పక్కుండదు.. దిండుండదు..! జీవితంలో సారం లేదు!

...'రామ్మూర్తి భార్యచేసిన కాఫీని పుచ్చుకొని, ఆవిడను ముద్దుపెట్టుకొంటూ వుంటా డేపాటికి! ఆవిడ కిలకిలా మధురంగా నవ్వుతూ వుంటుంది!

"స్వామీ ఆ ఫైలిలా, నా మొహాన పారేయ్!" మేనేజర్ అరిచాడు.

* * *

అరూమస్కై! అఫీసుపని కాల్చుకుంటూ, రోడ్డువెంబడి నడుస్తున్నాడు కృష్ణమూర్తి. ఉత్సాహం లేదు. నీరసంగా వుంది! హోటల్లో కాఫీ పుచ్చుకున్నాడు. మళ్ళ నడుస్తున్నాడు రూముకు వెళ్ళాలని లేదు. ఏముంటుంది రూములో!

'రామ్మూర్తి భార్య నోరు తల వుంచుకొని, ఆవిడ కళ్ళలోకి చూస్తూ ఏదో మాట్లాడుతూ వుంటాడు!' అనుకొన్నప్పుడు అతనిమీద వల్లే అసూయ కలిగింది కృష్ణమూర్తికి!

అలా నడుస్తూ అప్పటికి సగం ప్రదర్శితమైన సినిమాకు, టిక్కెట్ కొనుక్కొని వెళ్ళి కూర్చున్నాడు. 'పెళ్ళయినవాళ్లు యిలా మధ్యలో రారేమో! అందుకే నేమో వాళ్లు పెద్దమనుష్యులు' అనుకొన్నాడు.

చిత్రంలో నాయికానాయకుల ప్రణయ కలాపం రసవత్తరంగా సాగుతున్నది. కృష్ణమూర్తి ఎలాగో అయిపోయాడు. 'ఎంత ఉత్తమమైన జన్మ అతనిది! ఆ పాత్రధారిది' అనుకొన్నాడు.

తర్వాత నాయికానాయకుల మధ్య విలన్లు ప్రవేశించారు. చాల కష్టాలు ఎదుర్కొన్నారు. ఆఖర్న బాక్సాఫీస్ హిట్ అవడంకోసం కథా సుఖాంతమైంది. యుగళ గీతమాలపించారు నాయికానాయకులు. గీతం పూర్తికాగానే నాయకుడు నాయికని దగ్గరకు తీసుకొన్నాడు. ఆవిడ ముఖం వికసిస్తూ వుండే కృష్ణమూర్తి లేచివచ్చేశాడు.

ఆ రాత్రంతా అతనికి ఆ దృశ్యమే కళ్లల్లో మెదుల్తూవుంది. గదిలో నల్లులు గొల్లలుగా వుండి అతనిరక్తం పీల్చుస్తున్నాయి. నిద్ర రావడం లేదు.

'రామ్మూర్తి యింట్లో నల్లులుండవు. హాయిగా సుఖంగా పడుకొని వుంటాడు రామ్మూర్తి. అతనుకళ్ళు తెరిచే సుందరరూపం సాక్షాత్కరిస్తుంది. తను కళ్ళు తెరిచే గోడ మీద నల్లులు మిలమిలలాడుతూ కనిపిస్తయ్... ఇంక నిద్రరాదు!...'

తెల్లవారింది. కృష్ణమూర్తి లేచి ముఖం కడుక్కొని చన్నీళ్ళ స్నానం చేశాడు. చాల చలిగావుంది. వొణుకుపుట్టింది.

'రామ్మూర్తి లేచేసరికి, రామ్మూర్తిభార్య వేణ్నీళ్ళు సిద్ధంచేసి వుంచుతుంది. అతను ఈ చలిలో హాయిగా వేణ్ణీళ్ళు మీదపోసుకొంటూ ఆనందిస్తూ వుంటాడు.' అనుకొన్నాడు కృష్ణమూర్తి.

స్నానం కాగానే, ఉడికీఉడకని ఇడ్లీలు తినటానికి బయలుదేరాడు.

'రామ్మూర్తి భార్య వేడి వేడిగా టిఫిన్ చేసిపెట్టివుంటుంది ... అనుకొని కృష్ణమూర్తి కుంగిపోయాడు.

తనకు త్వరగా పెళ్ళిచేసేవాళ్లు లేరు. తను దిక్కులేని బ్రతుకు – బ్రతుకుతున్నాడు. అక్కయ్యకు పెళ్ళయ్యేవరకు తనకు పెళ్లి వద్దు. అక్కయ్యకు పెళ్ళికాదు. కట్నమిచ్చుకోలేరు. అదీగాక అక్కయ్య అందగత్తె కాదు. ఆడపిల్లలు ఎక్కువ చదివితే చెడిపోతారని ఛాందసుడయిన నాన్న ఆమెను చదివించలేదు. వంటచేస్తే చేతులు కాల్చుకొంటుందని అమ్మ వంట కూడా నేర్పలేదు. ఆమాటకొస్తే తనకు కూడా త్వరగా పెళ్ళికాదు. తను బియ్యే నాలుగు సార్లు ఫెయిలయ్యాడు. గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడు. అదీ తాత్కాలికం! పెద్దలు గడించిపెట్టిపోయిన ఆస్తిపాస్తులు లేవు. మరి పిల్లనిచ్చే సాహసు లెవరుంటారు! అదీగాక అమ్మ, నాన్న అందరికీ అక్కయ్య పెళ్ళి విషయంలోవున్న శ్రద్ధ తన పెళ్లివిషయంలో లేదు. అంచేత లాభం లేదు! 'పెళ్ళికాదు' అనుకొని ఊరుకుంటున్నాడు కృష్ణమూర్తి.

హోటలునుంచి ఆఫీసు చేరుకున్నాడు. రామ్మూర్తి వరండాలో నిల్చుని ఏదో ఆలోచిస్తున్నాడు.

"హాయిగా కొత్తగా పెళ్ళిచేసుకొని సుఖపడుతూ కూడా అలా దిగులుతో యిదవుతున్నా వేమిటి?" అని పలకరించా డతన్ని.

"పెళ్ళి ... ఎవరుచెప్పారు స్వామీ! నాకు పెళ్లి లేదు, ఏమీ లేదు. అసలు పెళ్ళిచేసుకోనే ఉద్దేశ్యమే నాకు లేదు. నా విషయం మీకు తెలీదేమో! మా నాన్న పోయాడు. నాకు నలుగురు తమ్ముళ్లు, చిన్నవాళ్లు! ముగ్గురు చెల్లెళ్ళు – పెళ్లికానివాళ్లు...! ఇంటికి నేనే పెద్దని! వాళ్ళని చదివించి, పెళ్లిచేసి, వాళ్ల జీవితాన్ని బాగుచేయవలసిన బాధ్యత నామీదే వుంది. మీలాంటివాళ్ళు అదృష్టవంతులు. ఏ బాధ్యతా బరువూ లేకుండా హాయిగా కాలం గడిపేస్తూ వుంటారు" అన్నాడు రామ్మూర్తి కృష్ణమూర్తి ముఖంలోకి చూస్తూ.

కృష్ణమూర్తి ముఖాన విస్మయము, విచారమూ పులుముకొన్నాయి.

"పెళ్లికాని పెద్దమనుష్యులు కూడా వుంటారన్నమాట!"

'రామ్మూర్తికి యిన్ని కష్టాలున్నాయన్న మాట!

రామ్మూర్తికన్న తనే మేలన్నమాట!

తన బ్రతుకెంతో బంగారు బ్రతుకు!

పెళ్లి కాకుంటేనేం – రాజా బ్రతుకు!'

అనుకొని ఉత్సాహంతో ఆఫీసులో ప్రవేశించాడు. తన సీట్లో కూర్చుని శ్రద్ధగా, చకచకా తనపని చేసుకుపోయాడు కృష్ణమూర్తి. ★


## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనది సుమా. శరీరాన్ని గుల్లచేయటమే కాకుండా ఈ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలను ఉపేక్షించదగునదియు, నడుములో నొప్పి, చూపు మాంద్యము, కాళ్లలో తిమ్మిరి, నరముల బలహీనతతో ఈ వ్యాధి బాధపెట్టును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు, నోరు ఎండుట, దురదలు, కాళ్ళలో నరముల్లో సత్తువ తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు మున్నో సంభవించవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండివిముక్తిపొంది మృత్యు కరాళముఖమునుండి రక్షింపబడిరి, "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యునానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధులు, లోకపదార్థములు, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W)

P. O. Box No. 587, Calcutta.